Local News



# నాణ్యమైన విద్యా, వైద్యం నా ఎజెండా

- **ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** నాణ్యమైన విద్యా, వైద్యంతో పాటు ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా తాను పనిచేస్తానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. వేలేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పదవి కాలం ముగుస్తున్న ఎంపీటీసీలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా కొత్త పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఏర్పడిన వేలేరు మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉల్లెంగుల కృష్ణ మంగళవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసు కున్న మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున లింగయ్య, బీఆర్ఎస్ నాయకులు మల్లిగారి రాజు, మామిడాల రాజు, ఉల్లెంగుల సందీప్, వంగ ప్రణీత్ రెడ్డి తదితరులు ఆయన మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున లింగయ్య రూ.10 వేలు, బండ పద్మ యాదగిరి రెడ్డి రూ.10 వేలు, బల్దే సిద్ధిలింగం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కృష్ణ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.







'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో
పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812




# వైద్యసేవలు ఏంతో గొప్పవి

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ మైనారిటీ ఉద్యోగుల సర్వీస్ అస్సోసియేషన్ జనగామ జిల్లా శాఖ జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మలక్‌పేట్‌కు చెందిన ఇండో అమెరికన్ హాస్పిటల్ సీఈవో మహ్మద్ అబ్దుల్ మొయిజ్ ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా టీఎస్ మెసా అధ్యక్షుడు మహ్మద్ అంకుషావళి మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, డాక్టర్ దైవంతో సమానమని అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా మహ్మద్ అబ్దుల్ మొయిజ్‌ను సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. డాక్టర్ మొయిజ్ ప్రతీ నెల చివరి ఆదివారం రోజున జనగామ జిల్లా గుండ్లగడ్డ లో ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. 28వ వార్డు కౌన్సిలర్ మహ్మద్ సమద్ మాట్లాడుతూ డాక్టర్ మొయిజ్ సేవలను కొనియాడారు. మైనారిటీ ఉద్యోగులు సంఘం డాక్టర్స్ డే సందర్భంగా సన్మానించాడం సంతోషమని ఈ సందర్భంగా మైనారిటీ ఉద్యోగాల సంఘాన్ని అభినందనందించారు. కార్యక్రమంలో మహ్మద్ మతీన్ ఆతర్, మహ్మద్ జలీల్, మహ్మద్ హఫీజ్, ఎండి అర్షద్, ఎండి.రోషన్, డాక్టరు రహీమ్ రమీష్, ఎండి.అలీమ్, అజ్మత్ ఖాన్ పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో ఎమ్మెల్యే

**పాలకుర్తి, మన చౌరాస్తా :** పెద్దవంగర మండలం ఉప్పరిగూడెం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని పాల్గొన్నారు. అనంతరం అదే గ్రామంలో నూతన గ్రంథాలయం భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మాట్లాడారు. గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని అభివర్ణించారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, మహిళ నాయకులు పాల్గొన్నారు.



# రేపు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ

జనగామ, మన చౌరాస్తా : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఈ నెల 4న ఆవిష్కరించనున్నట్టు కురుమ సంఘం పట్టణ అధ్యక్షుడు బాల్దె మల్లేశం తెలిపారు. పట్టణ కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ, ఎమ్మెల్సీ కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎగ్గె మల్లేశం, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలోని కురుమలు ప్రముఖులు, అన్ని పార్టీల రాజకీయ నాయకులు అందరూ పాల్గొని దొడ్డి కొమరయ్యకు నివాళులు అర్పించాలని కోరారు. కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కంచె రాములు, కార్యదర్శి జాయమల్లేష్, కురుమ సంఘం పట్టణ కార్యదర్శి జుకంటి శ్రీశైలం, కోశాధికారి కేమిడి ఉపేందర్, గౌరవాధ్యక్షుడు మోటె శ్రీశైలం, కోప అధ్యక్షుడు కర్రే కృష్ణ, కోశాధికారి యేంద్రు వైకుంఠం, కురుమ యూత్ జిల్లా అధ్యక్షులు సెవెల్లి మధు, కౌన్సిలర్ కర్రె శ్రీను, పట్టణ ఉపాధ్యక్షులు దయ్యాల శ్రీనివాస్, జట్ట యాదగిరి, కర్రె రాములు, బాల్దె సత్తయ్య, సహాయ కార్యదర్శి దేవర ఉపేందర్, జుకంటి మధు, మంగ శ్రీశైలం, కార్యవర్గ సభ్యుల కళ్లేపల్లి నర్సింహా, బాల్దె యోగేష్, బండ సందీప్ పాల్గొన్నారు.